# చిలుకాను పెంచాను

చిలుకాను పెంచాను
యెదముద్దులాడేను
కనుసైగ లేదయ్యె చిలుకా!

మూణ్ణాళ్ళ ముచ్చటకు
మురిసేవు దిరిసేవు
ముందు గతి కానవే చిలుకా!

కుక్కి మంచమ్మీద
కూలబడిపోతేను
దిక్కెవ్వరే నీకు చిలుకా!

ఇల్లు యిల్లనియేవు

ఇల్లు నాదనియేవు

నీ యిల్లు ఎక్కడే చిలుకా!

ఊరికీ ఉత్తరాన

సమాధిపురములో

కట్టె యిల్లున్నదే చిలుకా!

కట్టులే చుట్టాలు

కట్టెలే బంధువులు

కన్న తల్లెవరే చిలుకా!

నువు కాలిపోయేదాక

కావలుందురు గాని

వెంటనెవరూ రారు చిలుకా!